## గాన్నోరాలో ఘనంగా శ్రావణ మాస ముగింపు అన్నదాన కార్యక్రమం



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక** తేదీ :07-9-2026 నిర్మల్ జిల్లా ముధోల్ మండల ప్రతినిధి కత్తి దశరథ్. ముధోల్ మండలం - గాన్నోరా గ్రామం: ముధోల్ నియోజకవర్గం, ముధోల్ మండలం గాన్నోరా గ్రామంలో శ్రావణ మాస 30 రోజుల దీక్ష ముగింపు సందర్భంగా అన్నదాన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రావణ మాసం ప్రారంభం నుండి గత 30 రోజులుగా గ్రామ ప్రజలందరూ మద్యం, మాంసాహారానికి దూరంగా ఉంటూ ఎంతో నిష్టతో పోషమ్మ తల్లి దీక్షను పాటించారు. ప్రతిరోజూ భజన మండలి ఆధ్వర్యంలో భక్తి భజనలతో గ్రామ దేవతలను, పోషమ్మ తల్లిని భక్తి శ్రద్ధలతో కొలిచారు. 30 రోజుల దీక్ష దిగ్విజయంగా ముగిసిన సందర్భంగా ఊరి పెద్దలు, వి డి సి కమిటీ మరియు గ్రామ ప్రజలందరూ కలిసి మెలిసి ప్రతి ఇంటి నుండి సహకారంతో ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని, గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ ప్రతి ఏటా ఈ శ్రావణ మాసంలో ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని గ్రామ పెద్దలు తెలిపారు. భజన మండలి ఈ కార్యక్రమంలో ముఖ్య పాత్ర పోషించింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వి డి సి కమిటీ సభ్యులు, భజన మండలి సభ్యులు, యువకులు, మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## బి ఆర్ ఎసపార్టీ మహిళా శాసన సభ్యులపై జరిగిన పోలీసుల దౌర్జన్యాలు నిరసిస్తూ జోగిపేట పట్టణంలో మాజీ ఎమ్మెల్యే శ్రీ క్రాంతి కిరణ్ గారి ధ్వర్యంలో,,

**మహాన్ న్యూస్ సంగారెడ్డి** ప్రతినిధి, 8, సెప్టెంబర్ బి ఆర్ ఎస్ పార్టీ మహిళా ప్రజా ప్రతినిధులు మరియు టిఆర్ఎసపార్టీ మహిళా కార్యకర్తల భారీ నిరసన ర్యాలీ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాలు సమర్పించారు ఈ సందర్భంగా జోగిపేట్ మున్సిపాలిటీ 13వ వార్డు కౌన్సిలర్ పట్లూరి శివ శేఖర్ మాట్లాడుతూ నీన్న జరిగినటువంటి బి ఆర్ ఎసపార్టీ మహిళ ఎమ్మెల్యే లకు జరిగిన ఘోర అవమానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము ఇలాంటి నీచమైన దుశ్చర్యలకు రేవంత్ రెడ్డి సర్కారు ప్రోత్స హిస్తూ పోలీసులతో దౌర్జన్యం చేయిస్తున్నారు మహిళ ఎమ్మెల్యలు అని చూడ కుండా మాజీ మంత్రులు సబితా ఇంద్రా రెడ్డి, సునీత లక్ష్మారెడ్డి లను మగ పోలీసులు గొంతు పట్టు కొని మెడ పట్టుకొని లాగుకెళ్ళడం దుశ్శాసన పర్వాన్ని చేసినట్లుగా ఉంది ఇలాంటి నీచమైన పనికి రేవంత్ రెడ్డి మరియు సహచర మంత్రులు రాక్షస ఆనందం పొందుతున్నారు దీనిని యావత్తు తెలంగాణ ముక్త కంఠంతో కండిస్తున్నది మహిళా లోకం అంతా బాధిత బిఆర్ఎస్ మహిళ ఎమ్మెల్యే లకు బాసటగా నిలిచారు అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పక్ష నేత మాజీ ముఖ్యమంత్రి శ్రీ కెసిఆర్ గారిపై దాడికి ఉసి గొల్పడం ఆయన పాం హౌస్ ముట్టడి చేయాలి అని ప్రేరేపించడం హేయమైన చర్యగా అభివర్ణించారు ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలి ఈ లాంటి ఘటనలు పునరావృతం అయితే బిఆర్ఎసపార్టీ తగ్గేదె లేదు అని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి వైస్ చైర్మన్ పి జైపాల్ రెడ్డి మాజీ ఏఎంసి చైర్మన్లు పి నారాయణ ముదిరాజ్,డి బి నాగభూషణం మాజీ ఎంపీపీ జె.బాలయ్య బిఆర్ఎస్ నాయకులు పట్లూరి శివ శేఖర్, చాపల వెంకటేశం, సార శ్రీధర్, బి. వీరప్ప, శివ కుమార్, మాచర్ల విజయ్ కుమార్, రవి, సుంకే రమేష్, శేషు కుమార్, బిర్ల శంకర్, పల్లే వెంకట రమణ, కరుణాకర్ పరిపూర్ణం, సంతోష్, మొగులయ్య, సటికే రాజు తదితరులు భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారురూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ ప్రతి ఏటా ఈ శ్రావణ మాసంలో ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని గ్రామ పెద్దలు తెలిపారు. భజన మండలి ఈ కార్యక్రమంలో ముఖ్య పాత్ర పోషించింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వి డి సి కమిటీ సభ్యులు, భజన మండలి సభ్యులు, యువకులు, మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.




## నూతన గృహప్రవేశ కార్యక్రమం( కృషి కాలనీలో) పాల్గొన్న శ్రీ కొలను హనుమంత రెడ్డి కాంగ్రెస్.



**మహాను న్యూస్ సెప్టెంబర్ 8 మేడ్చల్ విలేఖరి కుర్ర రవీందర్ గౌడ్.** 292 సాయిబాబా నగర్ డివిజన్లోని కృషి కాలనీలో దమ్ములూరి గణపతి రావు గారి నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీ కొలను హనుమంత రెడ్డి గారు పాల్గొన్నారు అనంతరం గణపతి రావు గారి కుటుంబ సభ్యులకు హనుమంత రెడ్డి శుభాకాంక్షలు తెలియజేస్తూ నూతన ఇల్లు అన్ని విధములుగా కలిసి రావాలని భూమాతను వేడుకుంటు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బహుదూర్ పల్లి మాజీ సర్పంచ్ మైస గారి శ్రీనివాస్ మేడ్చల్ జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నెం రాజు, నాయకులు ఏ శ్రీనివాస్ భాస్కర్ రెడ్డి శ్యామ్ సత్తిరెడ్డి రాజారెడ్డి ఆనంద్ అంజిరెడ్డి బాల్రెడ్డి తిరుపతిరెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలు.. 420 హామీలు అమలు చేయాలి

**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 8** అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ శ్రేణుల వినతిపత్రం కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహం.. బీఆర్ఎస్ నాయకుల అరెస్ట్ కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల విఫల పాలనను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన ఏడు రోజుల నిరసన కార్యక్రమంలో భాగంగా మంగళవారం సంగారెడ్డి పట్టణంలో బీఆర్ఎస్ శ్రేణులు భారీ నిరసన చేపట్టాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సూచనల మేరకు పాత బస్టాండ్ వద్ద ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వినతిపత్రం సమర్పించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను తక్షణమే అమలు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని విమర్శించారు. హామీల అమలుపై ప్రజలకు స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళా ఎమ్మెల్యేల పట్ల వ్యవహరించిన తీరుపై ఆగ్రహం అసెంబ్లీ ఆవరణలో మహిళా ఎమ్మెల్యేల పట్ల ప్రభుత్వం, పోలీసు అధికారులు వ్యవహరించిన తీరును బీఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా ఖండించారు. ప్రజల సమస్యలను ప్రస్తావించేందుకు అసెంబ్లీకి వచ్చిన ప్రజాప్రతినిధులపై నిర్బంధాలు, అరెస్టులు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షానికి మాట్లాడే హక్కు, ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ఉందని, ఆ హక్కులను అణచివేయాలని ప్రభుత్వం ప్రయత్నించడం సరికాదని అన్నారు. కేసీఆర్‌పై వ్యాఖ్యలపై పోలీసులకు ఫిర్యాదు మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, వేముల వీరేశం చేసినట్లు ఆరోపిస్తున్న వ్యాఖ్యలపై బీఆర్ఎస్ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ సంబంధిత ఎమ్మెల్యేలపై సుమోటోగా కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి. ఈ మేరకు సంగారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ప్రజలకు ఆదర్శంగా నిలవాల్సిన ప్రజాప్రతినిధులు బాధ్యతారహితంగా వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. రోడ్డుపై బైఠాయించి నిరసన.. నాయకుల అరెస్ట్ అనంతరం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన చేపట్టారు. "ఆరు గ్యారంటీలు అమలు చేయాలి.. 420 హామీలు నెరవేర్చాలి", "కాంగ్రెస్ ప్రభుత్వం డౌన్ డౌన్" అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. చింతా సాయినాథ్, మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, ప్రజల పక్షాన ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం ద్వారా ఉద్యమాలను అణచివేయలేరని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరపున నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రశ్నించినందుకు అరెస్టులు చేయడం కాదు.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ బాధ్యత అని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి, మాజీ డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, మాజీ సీడీసీ చైర్మన్లు కాసాల బుచ్చిరెడ్డి, హకీమ్, విజేందర్ రెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, చింతా సాయినాథ్, మందుల వరలక్ష్మి, డాక్టర్ శ్రీహరి, నాగరాజు గౌడ్, యువజన నాయకులు శ్రవణ్ రెడ్డి, వాజిత్, వేణుగోపాలస్వామితో పాటు పెద్ద ఎత్తున యువకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఈరోజు జన్మదిన జరుపుకుంటున్న గిరిరాజ్ సింగ్ గారికి అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ కర్నాటి మనోహర్



ఈరోజు జన్మదిన జరుపుకుంటున్న గిరిరాజ్ సింగ్ గారికి అభినందనలు శు భాకాంక్షలు మరియు శు భాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం భారత రాజకీయ నాయకుడు జనము 8 సెప్టెంబర్ 1952 భారతదేశానికి చెందిన రాజకీయ నాయకుడు ప్రస్తుతం కేంద్ర గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా బాధ్యత నిర్వహిస్తున్నాడు ఇతను బీహార్ లోని బెగుసరాయి లోక్సభ నియోజకవర్గం నుండి 17 లోక్సభకు లోక్సభ సభ్యుడిగా ఎన్నికయ్యారు కేంద్ర గ్రామీణ అభివృద్ధి మరియు పంచాయతీరాజ్ శాఖ మంత్రి వ్యక్తిగత వివరాలు 8 సెప్టెంబర్ 1952 వయస్సు 74 సంవత్సరంలో జన్మస్థలం బీహార్ రాజకీయ పార్టీ భారతీయ జనతా పార్టీ జీవిత భాగస్వామి ఉమాసినాహ సంతానం ఒక్కరు తొలినాల జీవితం గిరిరాజ్ సింగ్ బీహార్ రాష్ట్రంలోని లక్కీస రాయి జిల్లా పరిషయ్య పట్టణంలో రమ్మత్తువార్ సింగ్ తారా దేవి దంపతులకు జన్మించినాడు ఇతను 1971లో మగధ విశ్వవిద్యాలయం నుండి పొట్ట పొందాడు ఇతనికి ఉమా సింహతో వివాహం అయింది వీరికి ఒక కుమార్తె రాజకీయ జీవితం సింగ్ బీహార్ ప్రభుత్వంలో 2005 నుండి 2010 వరకు సహకారమంత్రిగా 2010 నుండి 2013 వరకు పశుసంవర్ధక శాఖ మంత్రిగా పనిచేశాడు ఇతని మొదటి నుండి నరేంద్ర మోడీకి బలమైన మద్దతుదారులుగా ఉన్నాడు 2019 భారత స్వాతంత్ర ఎన్నికలలో సిపిఐ అభ్యర్థి కన్నయ్య కుమారును పూడించిన తర్వాత 2019 మే లో కొత్తగా ఏర్పడిన ప్రస్తుతం పాడి పరిశ్రమ మత్స్య మంత్రిత్వ శాఖలకు క్యాబినెట్ మంత్రి అయ్యాడు నరేంద్ర సింగ్ తోమర్ స్థానంలో క్యాబినెట్ పునర్వస్ వ్యవస్థీకరణ తరువాత 2021 జూలైలో గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి రెండవ మోడీ మంత్రిత్వ శాఖలో పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా పనిచేశాడు ఈరోజు గిరిజన సింగ్ గారి పుట్టినరోజు సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు శుభాభివందనాలు తెలుపుతూ మీరు మరిన్ని పుట్టినరోజులు జరుపుకొని నిండు నూరేళ్లతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో భార్యాబిడ్డలతో బంగారు జీవితాన్ని గడపాలని కోరుకుంటూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు, బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమస్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ భారత్ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసి ఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అందరి అభిమాని కర్నాటి

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు, దేవినేని అవినాష్ గార్లు.



నందిగామ పట్టణం రైతపేట లో మాదాల వీరయ్య చౌదరి గారి కుమారుని వివాహా అనంతరం వారి నివాసం లో నూతన వదువరులను మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు, ఎన్టీఆర్ జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు దేవినేని అవినాష్ గార్లు ఆశీర్వదించి, వారి కుటుంబ సభ్యులకు శు భాకాంక్షలు తెలియజేసారు...

## కలెక్టర్ కార్యాలయంలో నూతన ఫిషరీస్ శాఖ సొసైటీ ఏర్పాటు.




**మహాను న్యూస్ సెప్టెంబర్ 8 విలేఖరి కుర్ర రవీందర్ గౌడ్।** కలెక్టర్ కార్యాలయంలో ఫిషరీస్ శాఖకు సంబంధించిన నూతన సొసైటీ ఏర్పాటు సందర్భంగా ప్రెసిడెంట్ ఆర్డర్ ను మన్నె రాజు గారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఫిషరీస్ ఆఫీసర్ వెంకయ్య గారు గ్రామస్తులు రాము గారు సత్యనారాయణ గారు నర్సింగ్ గారు పోచయ్యగారు మరియు సుధాకర్ పాల్గొన్నారు నూతన సొసైటీ ద్వారా మత్స్యకారుల అభివృద్ధికి మరింత సహకారం అందాలని ఆకాంక్షిస్తున్నారు

## బండారుపల్లి శబరి గారి నివాసం లో ఉప్పలమ్మ పూజా కార్యక్రమం లో పాల్గొన్న డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు.



కంచికచర్ల పట్టణం లోని పార్టీ నాయకులు బండారుపల్లి శబరి గారి నివాసం లో జరిగిన ఉప్పలమ్మ కొలుపు కార్యక్రమం లో నందిగామ మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు పార్టీ నాయకులతో కలసి పాల్గొని ఉప్పలమ్మ తల్లి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు...

## అన్నపూర్ణ పురస్కార గ్రహీతకు ఘన సన్మానం



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక** తేదీ : 8-9-2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్లా లక్ష్మణ్. నిర్మల్: మహా శాస్త్ర సేవా సంఘం ప్రతిష్టాత్మకంగా అందించే నంది పురస్కారాల్లో భాగంగా అన్నపూర్ణ పురస్కార గ్రహీత, శ్రీ హరిహర క్షేత్రం మల్లన్న గుట్ట ఆలయ గురుస్వామి నవయుగ మూర్తి గారిని మాజీ మంత్రి వర్యులు అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి గారి సతీమణి శ్రీమతి అల్లోల విజయమ్మ -- ఇంద్రకరణ్ రెడ్డి గారు మరియు శ్రీ హరిహర క్షేత్రం మల్లన్న గుట్ట ఆలయ ధర్మకర్త శ్రీమతి అల్లోల వినోదమ్మ -- మురళీధర్ రెడ్డి గారు కలిసి అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గురుస్వామి నవయుగ మూర్తి గారు ఆధ్యాత్మిక, సామాజిక సేవా రంగాల్లో అందిస్తున్న సేవలను వారు ప్రశంసించారు. భక్తి, సేవా భావంతో ప్రజలకు చేస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా అన్నపూర్ణ పురస్కారం లభించడం ఎంతో ఆనందదాయకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పురస్కార గ్రహీతకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. వీరితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

మహాన్ న్యూస్

## సేవా కార్యక్రమాలతో పొడవు శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

**మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**41 మంది మహిళలకు ఉచిత శిక్షణ.. యువత ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం**

**మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి: ఎమ్మెల్యే**



**శ్రీపాల్ మహాన్ న్యూస్ చేవెళ్ల** శంకర్‌పల్లి: గోపులారం మాజీ సర్పంచ్, మాజీ జిల్లా సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు పొడవు శ్రీనివాస్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో నిర్వహించిన ఈ వేడుకలకు కుటుంబ సభ్యులు, గ్రామస్థులు, అభిమానులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శ్రీనివాస్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయనను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. జన్మదిన వేడుకలను పురస్కరించుకుని పొడవు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామంలోని మహిళలకు ఉపయోగపడేలా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా 41 మంది మహిళలకు ఉచితంగా కుట్టుపనిలో శిక్షణ ఇప్పించి, అనంతరం కుట్టుమిషన్లను అందజేశారు. మహిళలు తమకు ఉన్న నైపుణ్యాన్ని ఉపయోగించుకుని ఇంటి వద్దనే ఉపాధి పొందుతూ కుటుంబ ఆర్థిక పరిస్థితికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. మహిళలు కుట్టుమిషన్లను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి పొందాలని శ్రీనివాస్ ఆకాంక్షించారు. ఒక మహిళ ఆర్థికంగా ఎదిగితే దాని ప్రభావం మొత్తం కుటుంబంపై ఉంటుందని, మహిళల ఆర్థిక స్వావలంబనతో గ్రామీణ కుటుంబాలు మరింత బలోపేతం అవుతాయని అన్నారు. మహిళలు ఎవరి మీదా ఆధారపడకుండా తమ కాళ్లపై తాము నిలబడేందుకు అవసరమైన అవకాశాలు కల్పించడమే తన ఉద్దేశమని తెలిపారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ.. మహిళల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని అన్నారు. మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచవచ్చని పేర్కొన్నారు. పొడవు శ్రీనివాస్ తన సొంత నిధులతో మహిళలకు కుట్టుమిషన్లు అందించడం అభినందనీయమన్నారు. గ్రామాల్లో నాయకులు కేవలం రాజకీయ కార్యకలాపాలకే పరిమితం కాకుండా ప్రజలకు ఉపయోగపడే సామాజిక, సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రజాసేవలో ఉన్న వారు ప్రజలకు అంకితభావంతో పనిచేసి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు.లియువత ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం శ్రీనివాస్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని గ్రామ యువత కూడా సామాజిక బాధ్యతను చాటుకుంది. యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సొంతంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో పలువురు యువకులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. అత్యవసర సమయాల్లో రక్తం అవసరమైన వారికి ఉపయోగపడేలా రక్తదానం చేయడం గొప్ప సేవా కార్యక్రమమని నిర్వాహకులు తెలిపారు. యువతలో సేవాభావాన్ని పెంపొందించడంతోపాటు సమాజానికి తమ వంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. జన్మదిన వేడుకలను కేవలం కేక్ కట్ చేయడం, శుభాకాంక్షలు చెప్పుకోవడంతో ముగించకుండా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలతో నిర్వహించడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. యువత ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాల్లో మరింత చురుగ్గా పాల్గొనాలని పలువురు సూచించారు. లిఘనంగా సత్కరించిన గ్రామస్థులు పొడవు శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా గ్రామస్థులు, అభిమానులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ సర్పంచ్‌గా గ్రామ అభివృద్ధికి తనవంతు కృషి చేయడంతోపాటు సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్న శ్రీనివాస్‌ను పలువురు అభినందించారు. జన్మదినం సందర్భంగా మహిళలకు కుట్టుమిషన్లు అందించడం, యువత రక్తదాన శిబిరం నిర్వహించడం వంటి కార్యక్రమాలు ఇతరులకు కూడా ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ.. మహిళలకు స్వయం ఉపాధి కల్పించే దిశగా కుట్టుమిషన్లు అందించడం వల్ల వారికి దీర్ఘకాలికంగా ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ఇంటి వద్దనే కుట్టుపని చేసుకుంటూ ఆదాయం పొందే అవకాశం మహిళలకు లభించిందని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ మహిళలు, యువత, పేద కుటుంబాలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని శ్రీనివాస్‌ను కోరారు. కుట్టుమిషన్లు అందుకున్న మహిళలు కూడా శ్రీనివాస్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తమకు ఉచితంగా శిక్షణ ఇవ్వడంతోపాటు కుట్టుమిషన్లు అందించడం ద్వారా స్వయం ఉపాధి పొందేందుకు మంచి అవకాశం కల్పించారని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కష్టపడి పనిచేసి కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలుస్తామని తెలిపారు. అనంతరం గ్రామస్థులు, అభిమానులు శ్రీనివాస్‌ను శాలువాలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం మొత్తం సందడిగా సాగింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బొల్లారం వెంకటరెడ్డి, మోకిలా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌండ్ర సత్యం, సర్పంచ్‌లు చిట్టి శేఖర్, గోపులారం 2వ వార్డ్ నెంబర్ నవీన్ కాయ్ 8వ వార్డ్ నెంబర్ శ్రీకాంత్ సమ్మయ్య విష్ణు శ్రీపాల్ ప్రశాంత్ ధోని గ్రామస్థులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే శ్రీ కూన శ్రీశైలం గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన చింతల్ ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు.



**మహా న్ న్యూస్ సెప్టెంబర్ 8 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.** మంగళవారం చింతల్ ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు షాపు నగర్ లోని నివాసంలో మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడును సంఘ ప్రతినిధులు కలిసి కమ్యూనిటీ హాల్ కు సంబంధించిన సమస్యలను భవన నిర్మాణానికి అవసరమైన ప్రభుత్వ అనుమతులు నిధులు మంజూరు కోసము సంబంధిత అధికారులతో మాట్లాడి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ భవన నిర్మాణానికి వివిధ శాఖల అధికారులతో మాట్లాడి చేగుతానందిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మాజీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పార్సీ ప్రకాశం గుప్తా, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస గుప్తా, సంఘం సభ్యులు ధనం శ్రీనివాస గుప్తా విజయ్ కుమార్ గుప్తా ప్రభు గుప్తా రాజు గుప్తా వీరేందర్ గుప్తా మురళి శ్రీనివాస్ ఆంజనేయులు రమేష్ సత్యప్రసాద్ నారాయణ గుప్తా నల్లరారాజయ, భద్రయ్య, సంధ్య శ్రావణి సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు

## తాతా మధు సభ్యత్వం రద్దు చేయాలి-

**రేకులకుంట మల్లన్న ఆలయ కమిటీ డైరెక్టర్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు పెంబర్తి బాలకిషన్**



**మహాన్ న్యూస్,,దుబ్బాక, సెప్టెంబరు 8:** అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో శాసనమండలి సభ్యుడు తాతా మధు వ్యవహరించిన తీరును నిరసిస్తూ ఆయనను అరెస్టు చేసి, శాసనమండలి సభ్యత్వాన్ని రద్దు చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. దళితుడైన శాసనసభ స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఆరోపిస్తూ మంగళవారం వివిధ గ్రామాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం చేపట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అలజడి సృష్టించి దౌర్జన్యంగా వ్యవహరించారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధు స్పీకర్‌పై చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న స్పీకర్‌ను అవమానించడం సరికాదని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. తాతా మధు సభ్యత్వాన్ని శాశ్వతంగా రద్దు చేసి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని శాసనమండలి చైర్మన్‌ను కోరారు.రేకులకుంట మల్లన్న ఆలయ కమిటీ డైరెక్టర్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు పెంబర్తి బాలకిషన్ మాట్లాడుతూ.. తాతా మధు వ్యవహారాన్ని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఖండించాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ గౌరవాన్ని కాపాడేందుకు నిరసన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

## దూలపల్లి డివిజన్లో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే శ్రీ కూన శ్రీశైలం గౌడ్



**మేడ్చల్ పత్రిక విలేకరి కుర్ర రవీందర్ గౌడ్ మహాన్ న్యూస్ సెప్టెంబర్ 8.** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి సర్కిల్ దూలపల్లి డివిజన్లో స్థానిక కాంగ్రెస్ నాయకుడు బైరి భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై రేషన్ కార్డు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తూ నిరుపేదలను ఆదుకొంది గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని పని కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించింది నిరుపేదలకు సన్నబియ్యం అందివ్వడం ఈ సందర్భంగా పోరాస్ సరఫరా శాఖ మంత్రి శ్రీ ఉత్తంకుమార్ రెడ్డి గారికి మరియు సీఎం రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు పౌరులు. అదేవిధంగా చింతల్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీలో నల్ల పోచమ్మ ఆలయాల అమ్మవారిని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డిసిసి ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ కూన దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు, అనంతరం పండితులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నాయకులు, భక్తులు, పండితులు, .... మరియు కాలనీవాసులు, నాయకులు నరేందర్ రెడ్డి బైరి భాస్కర్ రెడ్డి జిమ్మీ దేవేందర్ మోహన్ రావు అశోక్ బుచ్చారెడ్డి గోవర్ధన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ గారు, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు శ్రీ వెడ్మ బొజ్జు పటేల్ గారి ఆదేశాల మేరకు,



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక** తేదీ : 8-9-2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్లా లక్ష్మణ్. నిర్మల్ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీ కుచాడి శ్రీహరి రావు గారు, మాజీ మంత్రి శ్రీ అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి గారి సూచనల మేరకు, ఈరోజు అసెంబ్లీ ప్రాంగణంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ శ్రీ తాతా మధు గారు శాసనసభ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ గారిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా కేసీఆర్ గారు మరియు ఎమ్మెల్సీ తాతా మధు గారి దిష్టిబొమ్మలను దహనం చేసి నిరసన వ్యక్తం చేయడంతో పాటు, కేసీఆర్ గారు క్షమాపణ చెప్పాలని, ఎమ్మెల్సీ తాతా మధు కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మరియు నాయకులు, ఎన్ ఎస్ .యు.ఐ నాయకులు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అభిమానులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, గ్రంథాలయ చైర్మన్, వివిధ ఆలయాల చైర్మన్లు, డైరెక్టర్లు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మనవి.
మీ,ఆకుల హరీష్ కుమార్ నిర్మల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు

## వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్--2027లో పాల్గొనాలని రంగారెడ్డి జిల్లా యువతకు ఆహ్వానం




భారతదేశాన్ని 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే దిశగా యువత ఆలోచనలు, నూతన ఆవిష్కరణలు, సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని వీ దీష్టుతీఫ్ నిర్వహిస్తున్న వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ (ఎదీూణ)--2027లో రంగారెడ్డి జిల్లా యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలని అధికారులు పిలుపునిచ్చారు. ఎంపికైన యువతకు భారత ప్రధానమంత్రి సమక్షంలో తమ ఆలోచనలను, అభిప్రాయాలను వివరించే అవకాశం లభిస్తుంది. హైదరాబాద్‌లోని ౯్ర×దీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వీ దీష్టుతీఫ్ తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ అన్వేష్ చింతాల కార్యక్రమ వివరాలను వెల్లడిస్తూ యువత విస్తృతంగా పాల్గొనాలని కోరారు. యూత్ సర్వీసెస్ జాయింట్ డైరెక్టర్ వేణుగోపాల్ రావు కూడా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. 2026 ఆగస్టు 17 నాటికి 15 నుంచి 29 సంవత్సరాల వయస్సు కలిగిన యువత ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చు. కార్యక్రమంలో ఎఱనెంత్ దీష్టుతీఫ్ జష్టుశ్రీశ్రీవఅస్త్రవ, జబశ్రీబతీుశ్రీ ఎతీుఎఎ, ఐవంఅస్త్రఅ టశీతీ దీష్టుతీఫ్, ఝఎఎ టశీతీ రాశీఎఝశ్రీ ఝబంవ, "శీఫ్ప్త జుతీతీవజూతీవఅవబతీం జష్టుశ్రీశ్రీవఅస్త్రవ, "శీఫ్ప్త ౯ుతీశ్రీఝఎవత్ అనే ఆరు విభాగాలు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రానికి "ఏవఎప్త్రఅశీశ్రీశీస్త్రఎ, ×అఅశీజుఅశీఅ ఁ ఖీఫ్బతీవ =ము౯అఅవంం" అనే ప్రాంతీయ అంశాన్ని కేటాయించారు. ఎఱనెంత్ దీష్టుతీఫ్ జష్టుశ్రీశ్రీవఅస్త్రవలో డిజిటల్ క్విజ్, వ్యాసరచన, జిల్లా స్థాయి ప్రదర్శనలు, రాష్ట్ర స్థాయి ఎంపిక వంటి దశలు ఉంటాయి. జాతీయ స్థాయి తుది కార్యక్రమం 2027 జనవరి 10 నుంచి 12 వరకు న్యూఢిల్లీలో నిర్వహించనున్నారు. వీ దీష్టుతీఫ్ డిప్యూటీ డైరెక్టర్ స్నేహల్ బసుత్కర్ రంగారెడ్డి జిల్లాలోని విద్యాసంస్థలు, చీూ యూనిట్లు, యువజన సంఘాలు తమ పరిధిలోని అర్హులైన యువతను ప్రోత్సహించి కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని కోరారు. అర్హత కలిగిన యువత "ఎఎప్టుతీఫ్.స్త్రశీజ.ఱఅ" (ష్ట్రజుం://తీవటవతీవఅఎవ-బతీశ్రీ-ఎఫ్ఫ్అశీఅ.ఱఅఝశ్రీఱ౦/0) వెబ్‌సైట్‌లో నమోదు చేసుకుని క్విజ్‌లో పాల్గొనవచ్చు.

## ఘనంగా శ్రీ ధనేశ్వర ఆలయ నూతన కళశ స్థాపన మహోత్సవం.



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేది:8-9-2026.** నిర్మల్ జిల్లా కుబీర్ మండల ప్రతినిధి మచ్చల మధు. నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని శ్రీ రామ్ నగర్ కాలనీలో సమస్త గ్రామ ప్రజలు, పుట్టింటి ఆడపడుచుల సహకారంతో శ్రీ ధనేశ్వర ఆలయ నూతన కళశ స్థాపన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు శేష్లేకర్ రాజు మహారాజ్, గణేష్ మహరాజ్ గారిచే పూజా కార్యక్రమాలు నిర్వహించారు.మహిళలు మంగళ హారతులతో పెద్ద ఎత్తున తరలి వచ్చి ఆలయంలో పలువురు దంపతులు భక్తిశ్రద్ధలతో హోమాలు, పూజలు చేసి కార్య క్రమాన్ని ముగించారు.అనంతరం గ్రామస్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు మృతి చెందిన మంగళారపు నవీన్ కుటుంబానికి అఖిల్ రాజ్ పొండేషన్ చేయూత



**మహాన్ న్యూస్,దుబ్బాక,సెప్టెంబర్ 08:** ప్రమాదవశాత్తు మృతి చెందిన కుటుంబానికి అఖిల్ రాజ్ ఫౌండేషన్ ప్రతినిధులు అండగా నిలిచారు.అఖిల్ రాజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, కూకట్‌పల్లి ఎస్ఐ తౌడ సత్యనారాయణ ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం ఆకారం గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందిన మంగళారపు నవీన్ కుటుంబానికి అఖిల్ రాజు ఫౌండేషన్ ప్రతినిధులు పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందజేసి తమవంతు సహాయాన్ని అందించారు.ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం,మానవతా దృక్పథంతో సేవా కార్యక్రమాలు చేపట్టడమే లక్ష్యంగా ఫౌండేషన్ పనిచేస్తోందని ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో అఖిల్ రాజ్ ఫౌండేషన్ ప్రతినిధులు పాకనాటి సునీల్ కుమార్,తో పాటు గ్రామ ఫౌండేషన్ సభ్యులు డప్పు విజయ్ కుమార్,బునాద్రి రాజు,బునాద్రి శ్రీను,డప్పు శ్రీనివాస్,డప్పు అనిల్,డప్పు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551

